# 76- జనాజా ఆదేశాలు

## శవమును చుంబించుట యోగ్యం:

عن عائشة رضي الله عنها :(( أن أبابكر الصدّيق ﷛ قبّل النبي ﷺ بعد موته))

అబూ బక్ర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు ప్రవక్త ﷺ చనిపోయిన తర్వాత

(ఆయనను) చుంబించారు అని ఆయిష రజియల్లాహు అన్హా తెలిపారు. (బుఖారి).

**మృతులను దూషించుట నివారించబడింది:**

عن عائشة رضي الله عنها قالت: قال النبي ﷺ: **((لا تسبّوا الأموات فإنهم قد أفضوا إلى ما قدّموا))**

ప్రవక్త ﷺ సెలవిచ్చారని, ఆయిష రజియల్లాహు అన్హా ఉల్లేఖించారు: **"మృతులను దూషించకండి. ఎందుకంటే తాము ముందుగా పంపినదంతా వారు ఈ పాటికి పొందే ఉంటారు"**. (బుఖారి).

**జనాజా త్వరగా తీసుకెళ్ళాలి:**

عن أبي هريرة رضي الله عنه عن النبي ﷺ قال: **((أسرعوا بالجنازة فإن تك صالحة فخير تقدّمونها إليه، وإن تك سوى ذلك فشرّ تضعونه عن رقابكم))**

ప్రవక్త ﷺ ప్రబోధించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: **"మృతదేహాన్ని (శ్మశానికి) తీసుకెళ్ళడంలో తొందర చేయండి. ఎందుకంటే మృతుడు పుణ్యాత్ముడయి ఉంటే అతడ్ని మీరు సత్పర్యవసానం వైపుకు తీసుకెళ్తున్నారన్న మాట. ఒక వేళ అతడు పాపాత్ముడయి ఉంటే అతనొక చెడు మయం. దాన్ని మీరు మీ భుజాల నుండీ దించేయడానికి వెళ్తున్నారన్న మాట"**. (బుఖారి, ముస్లిం).

عن ابي هريرة رضي الله عنه عن النبي ﷺ قال: **((نفس المؤمن معلّقة بدينه حتى يقضى عنه))**

ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: **"విశ్వాసుని ఆత్మ అతని అప్పు కారణంగా, దాన్ని అదా చేయనంత వరకు ఆగి యుంటుంది"**. (తిర్మిజి).

عن ابن عباس رضي الله عنه قال: قال النبي ﷺ: **(( اللحد لنا والشق لغيرنا))**

**"'లహద్' మన కోసం, షిఖ్ ఇతరుల 'కోసం'"** అని ప్రవక్త ﷺ చెప్పారని, ఇబ్ను అబ్బాస్ రజియల్లాహు అన్హు తెలిపారు. (షిఖ్ అంటేః మృతుడ్ని పెట్టడానికి త్రవ్విన సమాధి. లహద్ అంటేః ఆ సమాధిలో అడుగున ఖిబ్లా వైపు లోపల (డొక్కా మాదిరిగా, చంక తరహాలో) చేయటం. దానినే బగ్ లీ అనీ అంటారు). (తిర్మిజి).

## విశేషాలుః

1- మృతున్ని చుంబించవచ్చును.

2- మృతుల్ని దూషించుట నివారించబడింది.

3- జనాజా త్వరగా తీసుకెళ్ళాలి.

4- చనిపోయిన వ్యక్తిపై అప్పు ఉంటే అతని వారసులు దాన్ని అతి- తొందరలో చెల్లించుట తప్పనిసరి.

5- సమాధి త్రవ్వినప్పుడు లహద్ పద్దతిలో ఉంటే మంచిది.